# క్రిస్మస్ విధేయులు

- ✓ విధేయత లేక అవిధేయతల మధ్య కూలిన మానవుల జీవితములు తిరుగుచున్నవి
- ✓ అవిధేయత మొట్టమొదటిగా పరలోకంలో ప్రారంభమైనది - యెషయా గ్రంధము 14
- ✓ ఏదెను తోటలో ఆదాము హవ్వలు విధేయత విషయములో పరీక్షించబడ్డాడు.
- ✓ ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి ఒక్కరు పరీక్షించబడుతున్నారు.

Job 7:17 - 18

మనుష్యుడు ఏపాటివాడు ? అతని ఘనపరచనేల ? అతనిమీద నీవు మనస్సు నిలుపనేల ?

18 ప్రతి పగలు నీవతని దర్శింపనేల ?ప్రతి క్షణమున నీవతని శోధింపనేల ?

# 1 . కుమారుని విధేయత

హెబ్రీ 10: 5 , 7

5 . కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించునప్పుడు ఈలాగు చెప్పు చున్నాడు.బలియు అర్పణయు నీవు కోరలేదుగాని నాకొక శరీరమును అమర్చితివి.

7. అప్పుడు నేనుగ్రంథపుచుట్టలో నన్నుగూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాననంటిని.

- వాక్యము శరీరదారి అవుటకు గల కారణము దేవుని చిత్తము నెరవేర్చుటకే.
- దేవుని చిత్తము నెరవేర్చుటకే ఆయనను మహిమ పరచుటకే ఏదెనులో ఆదాము హవ్వలు సృజించబడ్డారు

యెషయా 43:7

నా మహిమ నిమిత్తము నేను సృజించినవారిని నా నామము పెట్టబడిన వారినందరిని తెప్పించుము నేనే వారిని కలుగజేసితిని వారిని పుట్టించినవాడను నేనే.

- దాదాపు 6000 సం, కావస్తున్నను ఇంకను దేవుని మాట వినని బిడ్డలచే లోకము సంఘములు నిండివుండటం ఆశ్చర్యము.

## 2 . మరియమ్మ విధేయత

- మరియమ్మ పాతనిబంధన బాగా ఎరిగిన వ్యక్తిగా మనము లూకా 1 : 46 - 55 లో ఆమె కీర్తనలో గమనించవచ్చును.

- గాబ్రియేలు దూత ద్వారా పంపబడిన వార్తను విన్న మరియమ్మకు, విధేయతకు గూర్చిన పరీక్ష ప్రారంభమైనది.

- వివాహము కానీ కన్యకగా జీవించుచున్న మరియ గర్భము ధరించి లోకములో జీవించుట చాలా కష్టము.

- క్రీస్తుని కలిగివున్న మనకు సమాజ పరమైన వ్యతిరేకత వున్ననూ అన్నివిషయములలో మనము విధేయత చూపాలి.

- క్రీస్తుని కలిగివున్న క్రైస్తవుల జీవితములలో దేవుని వాక్యము విషయములో ఎందుకు లేక లేదు అనుమాటకు తావులేదు.

- కానీ దేవుని వాక్యమునకు మరియమ్మ విధేయత చాల కష్టమైన విధేయత

లూకా 1:38

అందుకు మరియఇదిగో ప్రభువు దాసురాలను; నీ మాట చొప్పన నాకు జరుగును గాక అనెను. అంతట దూత ఆమెయొద్ద నుండి వెళ్లెను.

- ❖ క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.

కోలస్సి 3:16

సంగీత ములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పచు కృపా సహి తముగా మీ హృదయములలో దేవునిగూర్చి గానము చేయుచు, సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.

- ❖ దేవుని వాక్యాను సారముగా జీవించాలంటే మనలో జన్మించిన క్రీస్తు మనలను ఆయతో పాటు సంపూర్ణతలోకిని నడిపించాలంటే మనము వాక్యమునకు విధేయత చూపాలి.

# ౩. యేసేపు విధేయత అలుపెరుగని విధేయత

వివాహము కాకుండా గర్భము ధరించిన మరియు అవమాన పరచబడకూడదని తలంచి విడిచిపెట్టవలెనని తలచినా, దేవుడు కలలో తనకు తెలియచేసిన విషయమును విధేయత చూపెను.

Mat ౧:౨౪ - ౨౫

యాసేపు నిద్రమేలుకొని ప్రభువు దూత తనకు ఆజ్ఞాపించిన ప్రకారముచేసి, తన భార్యను చేర్చుకొని ౨౫ ఆమె కుమారుని కను వరకు ఆమెను ఎరుగకుండెను; అతడు ఆ కుమారునికి యేసు అను పేరు పెట్టెను.

- ❖ జనాభా లెక్కలకు ౧౫౦ కి.మీ కు పైగా నిండు గర్భిణితో లోకాను సారమైన అధికారమునకు విధేయత చూపిన యేసేపు.

- ✓ నజరేతు నుండి బెత్లహేమునకు - దేవుని వాక్యము నెరవేర్పు కొరకు
- ✓ బెత్లహేము నుంచి ఐగుప్తుకు - దేవుని దూత మాట విని
- ✓ ఐగుప్తు నుంచి ఇశ్రాయేలుకు - దేవుని దూత మాట విని
- ✓ ఇశ్రాయేలులో చేరిన తర్వాత గలలియకు - దేవుని దూత మాట విని

- ❖ యేసేపు దేవుని మాట వినుటలో అలుపెరుగని విధేయతను చూపెను.

- ❖ ఏసయ్యను తీసుకుని దేవుడు వెళ్ళమన్న చోటుకి వెళ్లేందుకు సంఘము సిద్దమేనా?

## 4. జ్ఞానుల అపాయకరమైన స్థితిలో విధేయత

మత్తయి 2:2

యూదుల రాజుగా పుట్టినవాడెక్కడ నున్నాడు? తూర్పుదిక్కున మేము ఆయన నక్షత్రము చూచి, ఆయనను పూజింప వచ్చితిమని చెప్పిరి.

సంగతిని మరుగు చేయుట దేవునికి ఘనత దానిని శోధించుట రాజులకు ఘనత

Pro 25:2

సంగతి మరుగుచేయుట దేవునికి ఘనత సంగతి శోధించుట రాజులకు ఘనత.

- ❖ యూదుల రాజును చూడవలెనని అపాయములను లెక్క చేయక, రాజును చూడవలెనని దేశములు ధాటిన విధేయత.

- ❖ దేవుని మాటపై విధేయత చూపి వారి మార్గమును మార్చుకున్న జ్ఞానులు

మత్తయి 2:12

తరువాత హేరోదునొద్దకు వెళ్లవద్దని స్వప్నమందు దేవునిచేత బోధింపబడినవారై  వారు మరియొక మార్గమున తమ దేశమునకు తిరిగి వెళ్లిరి.

A. ఆయనను కలిగివున్న మనము మన సొంత మార్గములను మార్చుకునేందుకు విధేయులుగా వున్నామా?
B. లేక హేరోదు వలే దేవుని పనికి అడ్డు తగులు చున్నామా?
C. నక్షత్రము యొక్క విధేయత
D. దూతల విధేయత
E. పశువుల పాకలో పశువుల విధేయత
F. మన పాపములకొరకు మరణించుటకే జన్మించిన క్రీస్తు పిలుపుకు నీవు నేను విధేయులమైవుచున్నామా.